ప్రజాశక్తి
బుధవారం 11 జూన్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ప్రశాంతంగా బదిలీల ప్రక్రియ

- పాత తేదీలతో ఉత్తర్వుల జారీ
- అమలులోకి నిషేధం
- విద్యాశాఖలో ఎస్‌జిటిలకు కొనసాగుతున్న కౌన్సెలింగ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి జిల్లాల్లో వివిధ శాఖల్లో ఉద్యోగుల బదిలీల ప్రక్రియ ఎట్టకేలకు ముగిసింది. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మంగళవారం రాత్రి ఈ ప్రక్రియ ముగియగా ఇందుకు సంబంధించి 8,9 తేదీలతో బుధవారం ఉత్వర్వులు జారీ అయ్యాయి. మంగళవారం రాత్రి పలు శాఖల్లో పొద్దుపోయే వరకు ఇందుకు సంబంధించిన కౌన్సెలింగ్, బేరసారాలు కొనసాగాయి. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఉన్నతాధికారుల సిఫార్సులతోనే ఎక్కువ బదిలీలు జరిగాయి. సిఫార్సు లేని వారికి జిల్లాకు చివర ప్రాంతంలో, సిఫార్సులు ఉన్న వారికి వారు కోరుకున్న ప్రాంతంలో పోస్టింగ్‌లు దక్కాయి.

తొలుత గత నెల 15 నుంచి ఈనెల 2 వరకు బదిలీలకు అవకాశం ఇచ్చారు. సమయం సరిపోదని ఉద్యోగ సంఘాల వారు విజ్ఞప్తి చేయడంతో ఈ గడువును 9వ తేదీ వరకు పొడిగించారు. బుధవారం నుంచి బదిలీలపై మళ్లీ నిషేధం అమలులోకి వచ్చింది. ఉమ్మడి జిల్లాలో దాదాపు 3 వేల మంది వరకు ఉద్యోగులకు స్థాన చలనం కలిగింది. కీలక శాఖల్లో కనీసం 50 నుంచి 100 మంది వరకు ఉద్యోగులు బదిలీ అయ్యారు. పలు శాఖల్లో మండల స్థాయి అధికారులకు జోనల్ స్థాయిలో బదిలీ జరిగాయి. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలో పలువురు మండల స్థాయి అధికారులకు బదిలీలు చేశారు. ఉమ్మడి జిల్లా పరిషత్‌లో చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, సిఈవో జ్యోతి బసు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖలో దాదాపు 85 మంది వరకు బదిలీ అయ్యారు. గ్రామ పంచాయతీల్లో 230 మంది బదిలీ అయ్యారు. వ్యవసాయశాఖలో 100 మందికిపైగా స్థాన చలనం పొందారు. ఇటీవల కాలంలో ప్రతి యేటా బదిలీలకు అవకాశం ఇస్తుండటం వల్ల ఈ ఏడాది బదిలీల సంఖ్య బాగా తగ్గిందని ఎన్‌జివో సంఘం నాయకులు తెలిపారు. తూనికలు కొలతలు, దేవాదాయశాఖ, సాంఘీక సంక్షేమశాఖ, రెవెన్యూ, జలవనరుల శాఖలో ఎక్కువగా బదిలీలు జరిగాయి.

విద్యాశాఖకు సంబంధించి ఉపాధ్యాయుల బదిలీల్లో ఎస్‌జిటిల బదిలీ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. గతంలో రెండు మూడు ఏళ్లకు ఒక సారి బదిలీలకు అవకాశం ఇచ్చే వారిని ఇప్పుడు ఏటా బదిలీలకు అవకాశం ఇవ్వడం వల్ల కనీస నిబంధన 5 ఏళ్లు పైగా పనిచేసిన వారిని బదిలీ చేయాలన్న ప్రాతిపదికన తక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఎక్కువ మంది ఆరోగ్య సమస్యలను సాకుగా చూపి రిక్వెస్టు బదిలీలు కోరుకున్నారు. అంతేగాక .జిల్లా కేంద్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న స్థానాలకు గ్రామాల నుంచి ఎక్కువ మంది 'ఉత్తర-దక్షిణ' ప్రాతిపదికన కోరుకున్న ప్రదేశానికి వచ్చారు. భార్య భర్తలు, అంతర్ జిల్లాల బదిలీలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఆరోగ్య సమస్యల విషయంలో కొంత మంది తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులు చేశారనే ఆరోపణలు వచ్చాయి. అలాగే వైకల్యం చెందిన వారికి ఈ ఏడాది మళ్లీ వైకల్య నిర్ధారణ పరీక్షలు చేసి తాజాగా ధృవీకరణ పత్రాలు పొందాలన్న నిబంధన కొంత మందికి ఇబ్బంది పెట్టింది. దిగువ స్థాయి సిబ్బంది, అధికారులు ఎక్కువ మంది ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలతో ఉన్నతాధికారులపై వత్తిడి తెచ్చారు. ఆయా శాఖల్లో అంతర్గతంగా కూడా బదిలీలకు భారీగా ముడుపులు చేతులు మారాయన్న విమర్శలు వచ్చాయి.

పొగాకు కొనుగోళ్లకు కంపెనీలు అంగీకారం

కంపెనీల ప్రతినిధులతో రైతుసంఘాలు చర్చలు

వార్త మెయిన్‌లో

నల్లబర్లీ కొనుగోలు బాధ్యత కంపెనీలదే

- క్వింటాళ్‌కు రూ.12 వేల మద్దతు ధర
- ఈ నెల 16 నుండి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు
- కంపెనీ ప్రతినిధులు, రైతులతో సమావేశంలో పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే పుల్లారావు

సమావేశంలో రైతులు, కంపెనీల ప్రతినిధులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నల్లబర్లీ పొగాకు కొనుగోలు బాధ్యత కంపెనీలదేనని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. దీనిపై ఆయా కంపెనీల ప్రతినిధులకు ఆదేశాలిచ్చారు. పొగాకు కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో నరసరావుపేట కలెక్టరేట్‌లో చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, జెసి జాయింట్ కలెక్టర్‌తో కలిసి కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 2022-23లో 8500 ఎకరాల్లో పొగాకు సాగవగా దిగుబడి తక్కువ డిమాండ్ ఎక్కువ ఉందని, ఈ కారణంగా 2023-24లో 19500 ఎకరాల్లో నల్లబర్లీ పొగాకు సాగు చేశారని చెప్పారు. ఈ ఏడాది నుండి నల్లబర్లీ సాగు చేయొద్దని, రైతులను సైతం ప్రోత్సహించొద్దని వ్యవసాయ శాఖాధికారులకు కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే పుల్లారావు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నల్లబర్లి పొగాకు మొత్తం కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని, మార్క్‌ఫెడ్ ద్వారా ఈ నెల 16 నుండి క్వింటాళ్‌కు రూ.12 వేల చొప్పున కొంటామని చెప్పారు. రైతులు, కంపెనీల ప్రతినిధులు పలు అంశాలను ప్రస్తావించగా వాటిపైనా చర్యలు తీసుకుంటామని, కంపెనీలతో చర్చిస్తామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, మార్క్‌ఫెడ్ డిఎం కృష్ణారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్తి

కార్పొరేట్ల కోసమే వక్ఫ్ చట్ట సవరణ

ఆవాజ్ రౌండ్‌టేబుల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

వార్త మెయిన్‌లో

కౌలు రైతుల సమస్యలపై నేడు చలో కమిషనరేట్

5 లో

సిసిఎల్ఎ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయాలి : కౌలు రైతు సంఘం

బాలల నృత్య ప్రదర్శన

పొలాల్లో లాంఛనంగా దుక్కులు

ప్రజానాట్య మండలి కళాకారుల గేయాలాపన

పండగలా ఏరువాక పౌర్ణమి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని కాజలో ప్రతిఏటా నిర్వహించే ఏరువాక పౌర్ణమి ఉత్సవాన్ని మంగళవారమూ ఘనంగా నిర్వహించారు. కుల, మతాలకు అతీతంగా గ్రామస్తులంతా ఒకచోట చేరి పండుగ వాతావరణంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇక్కడి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన వారుసైతం తమ సొంతూరుకు వచ్చి వేడుకల్లో భాగస్వాములవగా ఉత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండీ తరలివచ్చారు. ట్రాక్టర్లు, నాగళ్లు, ఎడ్ల బండ్లు, వ్యవసాయ ఉపకరణాలు, అరకలు కట్టి 'ఏరువాక సాగారో రన్నో.. చిన్నన్నా' అంటూ రైతులు ఉత్సాహభరిత వాతావరణంలో దుక్కి దున్నారు.

సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా బాలభక్త బృందం బజన సమాజం, కాజలోని కోలాట బృందం, బాలల సంఘం, ప్రజాసాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించాయి. విద్యుత్ ప్రభ ఆకర్షణగా నిలిచింది. పాలకేంద్రం వద్ద కళావేదికపై ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక నృత్యరూపకాలు, గేయాలపన చేశారు. ఏరువాకపై ప్రత్యేక రూపకాలను ప్రజానాట్య మండలి కళాకారులు, బాలల సంఘం చిన్నారులు ప్రదర్శించారు. ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, నాయకులు జగన్, కిన్నెర, సుధాకర్ గేయాలు ఆలపించారు.

యోగా నిర్వహణపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - గుంటూరు

జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యోగాంధ్రా 2025 కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం సక్రమంగా నిర్వహించేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెసి భార్గవ తేజ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్కె ఖాజావలి తో కలిసి యోగాంధ్రా 2025 కార్యక్రమాలు నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన భారీ స్థాయిలో యోగాసనాలు కార్యక్రమం నిర్వహించడానికి ముందస్తుగా ఈనెల 14వ తేదీన యోగాసనాల కార్యక్రమం నిర్వహించడానికి ప్రదేశాల గుర్తింపు, మాస్టర్ ట్రైనర్స్ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు.

నేటి ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ వీరికే..

ప్రజాశక్తి - గుంటూరు

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జిల్లా పరిషత్ యాజమాన్యములో గల సెకండరీ గ్రేడ్ తెలుగు మీడియం ఉపాధ్యాయులకు బదిలీల కౌన్సెలింగ్ సీనియారిటి నం 351 నుండి 1000 వరకు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరము (మొదటి అంతస్తు)లో బుధవారం ఉదయం 9 గంటల నుండి బదిలీల కౌన్సిలింగ్ జరుగుతుందని డిఇఒ సివి రేణుక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపల్ పాఠశాలలో పని చేస్తున్న సెకండరీ గ్రేడ్ తెలుగు మీడియం, ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ జెడ్పిలోని గ్రౌండ్ ఫ్లోర్ లోగల జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉంటుందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఉపవిద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు సీనియారిటిలో ఉన్న ఉపాధ్యాయులందరూ కౌన్సెలింగ్‌కు హాజరయ్యేలా చూడాలని పేర్కొన్నారు.

అండర్ - 15 బాలికల క్రికెట్ టోర్నీ విజేతలు కృష్ణా, ప్రకాశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎసిఎ సెంటర్ జోన్ అండర్ -15 బాలికల అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో కృష్ణా, ప్రకాశం జట్లు విజయం సాధించాయి. ఎసిఎ ఇంటర్నేషనల్ స్టేడియంలో మంగళవారం మ్యాచ్‌లు జరిగాయి. వెస్ట్ గోదావరి - కృష్ణా జిల్లా జట్ల మధ్య 25 ఓవర్లకు జరిగిన మ్యాచ్లో కృష్ణా జిల్లా జట్టు ఐదు వికెట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన వెస్ట్ గోదావరి జట్టు తొలుత బ్యాటింగ్ చేసి 25 ఓవర్‌లలో ఆరు వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. జట్టులోని ఓపెనింగ్ బ్యాట్స్ విమెన్ రిషికా కృష్ణన్ 74 పరుగులు చేసింది. కృష్ణా జట్టు బౌలర్ బి. కార్తికా 27 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీశారు. అనంతరం 105 పరుగుల విజయ లక్ష్యరో బ్యాటింగ్‌కి దిగిన కృష్ణా జట్టు 23.1 ఓవర్లలో 108 పరుగులు చేసి విజయం సాధించింది. కృష్ణా జట్టు బ్యాట్స్ విమెన్ డి.షాలిని 54 పరుగులు, జస్విత సాయి 14, పరుగులు చేశారు. దీనితో కృష్ణా జట్టుకు నాలుగు పాయింట్లు ప్రకటించారు.

9 వికెట్లతో ప్రకాశం విజయం

గుంటూరు -ప్రకాశం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ప్రకాశం జట్టు తొమ్మిది వికెట్ల ఆధిక్యంతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుంటూరు జట్టు తొలుత బ్యాటింగ్ చేసి 25 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 120 పరుగులు చేసింది. జట్టులోని బ్యాట్స్ విమెన్ పి.విహారిక 36, జి.వర్ష 34, పరుగులు చేయగా ప్రకాశం బౌలర్ సయ్యద్ షరియా 15 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీసుకుంది. అనంతరం ప్రకాశం జట్టు విజయానికి అవసరమైన 121 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ప్రకాశం జట్టుకు నాలుగు పాయింట్లు గెలిచారు.

85 శాతం మొలకలొస్తేనే మంచి విత్తనాలు

దుకాణదారుని వద్ద తప్పనిసరిగా రసీదు తీసుకోవాలి : ఏవో

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసే రైతులు దుకాణదారుని వద్ద తప్పకుండా రశీదులు తీసుకోవాలని నరసరావుపేట మండల వ్యవసాయ శాఖాధికారి వి.నరేంద్రబాబు సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ నరసరావుపేట పట్టణంలో విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రతి దుకాణంలో నిల్వల వివరాలు దుకాణంలో ఏర్పాటు చేసిన బోర్డులో అన్ని వివరాలు పొందుపరచాలని వ్యాపారులకు సూచించారు. బోర్డులో ప్రదర్శించిన నిల్వలకు, స్టాక్ రిజిస్టర్ లోని నిల్వలకు వాస్తవ నిల్వలకు వ్యత్యాసం ఉంటే ఆయా నిల్వలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు సంబంధించి ఆయా కంపెనీల అమ్మకపు అనుమతి పత్రం తప్పనిసరిగా దుకాణదారుని వద్ద కలిగి ఉండాలన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న విత్తనాలు, ఎరువుల నిల్వలు బ్లాక్ చేసి అధిక ధరలకు విక్రయించాలని చుస్తే దుకాణదారుని లైసెన్స్ రద్దు చేయడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు మొలక శాతం తెలుసుకోవాలని కనీసం 85 శాతం మొలకలు వస్తే మంచి విత్తనాలుగా భావించాలని, లేనిపక్షంలో విత్తనాలను తిరిగి ఇచ్చేయాలని చెప్పారు. వ్యవసాయశాఖ సిఫార్సు లేని విత్తనాలు కొనొద్దని రైతులకు సూచించారు.

పురుగు మందుల దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు (ఫైల్)

తెనాలిలో ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు

మాచర్లలో నల్లజెండాలతో నిరసన ర్యాలీ

అనుచి వ్యాఖ్యలపై కొనసాగిన నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు, సజ్జల రామకృష్ణరెడ్డితోపాటు వైఎస్.జగన్ భారతిని వెంటనే శిక్షించాలని ఎమ్మెల్యే గల్లా మాధవి కోరారు. మంగళవారం స్థానిక లక్ష్మీపురం మదర్ థెరిస్సా విగ్రహం నుండి లాడ్జి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు మహిళలు, కూటమి నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. లాడ్జి సెంటర్‌లో సాక్షి పత్రికలను దహనం చేశారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర, దాసరి జ్యోతి, తాళ్ల వెంకటేశ్ యాదవ్, కనపర్తి శ్రీనివాస్‌రావు, కసుకుర్తి హనుమంతురావులు, కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరరావు, ముత్తినేని రాజేష్ , శ్రీవల్లి, నేపకా పద్మ, మణి కుమారి, లామ్ నవమి, శ్రీదేవి పాల్గొన్నారు.

అమరావతి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలపై మాజీ సిఎం జగన్, సాక్షి యజమానురాలు భారతీ బహిరంగ క్షమాపణ చెప్పాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. మహిళల జోలికి వస్తే సహించేది లేదన్నారు. నసీర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున మహిళలు మంగళవారం స్థానిక హిమనీ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. జగన్, రామకృష్ణరెడ్డి, కృష్ణంరాజు, కొమ్మినేని దిష్టిబొమ్మలతో పాటు సాక్షి దినపత్రిక ప్రతులను దహనం చేశారు. సాక్షి మీడియా ఛానళ్లను మూసివేయాలని నినదించారు. అమరావతి రాజధానిపై అనుచిత వ్యాఖ్యల వెనుక సజ్జల స్క్రిప్ట్ ఉందని ఎమ్మెల్యే నసీర్ మండిపడ్డారు.

ప్రజాశక్తి - తెనాలి

జర్నలిస్టులు కృష్ణంరాజు, శ్రీనివాసరావులపై పోక్సో యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. వారి వ్యాఖ్యలకు నిరసనగా కొత్తపేట టిడిపి కార్యాలయం నుంచి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వరకు మహిళలు, టిడిపి శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. సాక్షి పత్రిక, ఛానల్‌ను తక్షణమే మూసివేయాలని నినాదాలు చేశారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా కృష్ణంరాజు వ్యాఖ్యలు చేస్తే వారిని మందలించకుండా జగన్ మొద్దు నిద్రపోతున్నాడని అన్నారు. కుటమి ప్రభుత్వం గెలుపును ఓర్వలేక మహిళామణులపై జగన్ అనుచిత వ్యాఖ్యలు చేయించడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వన్‌టౌన్ సిఐ మల్లికార్జునరావుకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో దివి అనిత, అన్నం పిన్నారావు, మల్లీశ్వరి, రావి చిన్ని, పరుచూరు రమ్య, వై.అనిత, నన్నపనేని సుధాకర్, కె.రమాదేవి, మహ్మద్ ఖుద్దూస్ పాల్గొన్నారు.

గుంటూరులో నిరసన

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలో మహిళలు నిరసన ర్యాలీ చేపట్టారు. కౌన్సిలర్ షేక్ షకీలా మాట్లాడుతూ అసభ్యకర వ్యాఖ్యలను సభ్య సమాజం ఖండిస్తోందన్నారు. మహిళను వ్యక్తిగతంగా దూషణకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక చట్టం చేయాలన్నారు. ప్రజలకు జగన్, భారతి, సాక్షిమీడియా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ సురేష్ నాయక్‌కు ఫిర్యాదు చేశారు.

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలో నల్లజెండాలతో భారీ నిరసన ర్యాలీ చేశారు. స్థానిక వడ్డె ఓబన్న సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు సాగిన ఈ నిరసన ర్యాలీలో కూటమి పార్టీల మహిళా నేతలు, స్వచ్ఛంధ సంఘాల మహిళలు పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్‌లో సాక్షి పత్రిక ప్రతులను దహనం చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ ఛైర్మన్ షేక్ మాధార్ సాహెబ్, వైస్ ఛైర్మన్ సిద్ధమ్మ యర్రాకుల, యెనుముల కేశవరెడ్డి, యాగంటి మల్లిఖార్జునరావు, మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, పోలూరి నరసింహారావు, నర్రా గురువారెడ్డి, కౌన్సిలర్లు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్థానిక పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల రిబ్బన్లు, బెలూన్లతో భారీ ర్యాలీ చేవారు. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. పటాన్ నూర్జహాన్, ఊటుకూరు రాణి, షేక్ ముంతాజ్, కోంద్రు పద్మలత మాట్లాడుతూ కృష్ణంరాజును, కొమ్మినేని శ్రీనివాసరావు చిత్రపటాలను చెప్పులతో కొట్టారు. వీరితోపాటు సాక్షి యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలన్నారు. వారికి మద్దతు పలికిన సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా అరెస్ట్ చేసి చట్ట ప్రకారం శిక్షించాలన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో తోపులాట

సాంకేతిక సమస్యలతో జారీ కాని ఒపి చీటీలు - నిరీక్షణ భరించలేక ఇబ్బంది పడ్డ రోగులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఓపి కౌంటర్ ముందు బారులు తీరిన రోగులు, వారి బంధువులు

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి బుధవారం రోగులు భారీగా తరలివచ్చారు. అయితే సాంకేతిక సమస్యల వల్ల ఒపి చీటిలు జారీ కాలేదు. సర్వర్ పనిచేయడం లేదని ఉద్యోగులు చెప్పడంతో గంటల తరబడి క్యూ లైన్లలో నిల్చున్న వారు త్వరగా వెళ్లాలన్న ఆతృతతో తోసుకున్నారు. రోగులకు సేవలు అందించాల్సిన ఉద్యోగులు పట్టిపట్టన్నట్టు వ్యవహరించడంపై విమర్శలు వచ్చాయి. రోగులు అధికారులపై మండి పడ్డారు. ఒకపక్క వాతావరణం వేసవి తీవ్రతతో ఉక్కపోత భరించలేక, క్యూలైన్లలో ఊపరి ఆడక కొంత మంది ఇబ్బంది పడ్డారు. ఉచిత చికిత్సల కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే క్యూ లైన్లలోనే ప్రాణాలు పోయేలా ఉన్నాయని కొంత మంది వెనుదిరిగారు. కంప్యూటర్లు పనిచేయక పోవడం వల్ల ఆధార్ కార్డు అనుసంధానంతో జారీ కావాల్సిన ఒపి చీట్లు .జారీ దాదాపు గంటన్నర పాటు నిలిచిపోయింది. దీంతో రోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

నిలిచిన నీటి సరఫరా

ఆస్పత్రి ప్రాంగణంలో మంగళవారం ఉదయం కొద్దిసేపు నీటి సరఫరా నిలిచిపోయింది. వార్డుల్లో కూడా నీరు రాక సేవలు కొద్ది సేపు ఆగిపోయాయి. దీంతో ఈ విషయం అధికారుల దృష్టికి రాగా సూపరింటెండెంట్ ఎస్-ఎస్వి రమణ నగర కమిషనర్కు సమాచారం ఇచ్చారు. కొద్ది సేపటికి తాగునీటి పునరుద్దరణ జరిగింది. ఈ అంశంపై సూపరింటెండెంట్ డాక్టర్ రమణ ఎస్ఎస్వి ప్రజాశక్తికి వివరణ ఇస్తూ సాంకేతిక సమస్యతో కొద్దిసేపు సర్వర్ పనిచేయకపోవడం వల్ల రోగులకు ఇబ్బంది ఏర్పడిందన్నారు. అలాగే కార్పొరేషన్ అధికారులు తాగునీటి పైపు లైను మరమ్మతులో జరిగిన జాప్యం వల్ల నీటి సరఫరాకు అంతరాయం కల్గిందని గంట వ్యవధిలో తిరిగి పునరుద్దరించామని తెలిపారు.

యువకునిపై పోక్సో కేసు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని పిడబ్ల్యూడి కాలనీలో మైనర్ బాలికను తీసుకెళ్లిన ఘటనలో యువకునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ సంధ్యారాణి మంగళవారం తెలిపారు. తల్లి చనిపోగా, తండ్రి మరో వివాహం చేసుకుని వెళ్లిపోవడంతో అమ్మమ్మ వద్ద ఉంటున్న బాలికను పాతూరుకు చెందిన చికెన్ షాపులో పనిచేసే 24 ఏళ్ల యువకుడు గతవారం తీసుకెళ్లాడు. బాలిక పిన్ని ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు వీరిని తెనాలిలో గుర్తించి తెచ్చామని, కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి ప్రత్తిపాడు

మృతి చెందిన షేక్ బుజ్జి హుస్సేన్

ప్రమాదవశాత్తు చెరువులో పడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన ప్రత్తిపాడు మండలం లోని చిన్న కొండ్రు పాడులో చోటు చేసుకుంది. ప్రత్తిపాడు ఎస్ఐ నాగేంద్ర తెలిపిన వివరాల ప్రకారం చిన్న కొండ్రు పాడు గ్రామానికి చెందిన షేక్.బుజ్జి హుస్సేన్ (64) అదే గ్రామంలో ఉన్న పోలిశెట్టి టొబాకో కంపెనీలో క్లీనింగ్ సూపర్ వైజర్గా పనిచేస్తున్నారు. ప్రతి రోజు లాగే కంపెనీలో మంగళ వారం కూడా పనికి వెళ్లాడు. కంపెనీ ప్రాంగణంలోని చెరువు వద్దకు నీరు తీసుకురావడానికి బకెట్ తీసుకొని వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో జారి పడిపోయాడు. దగ్గరలో ఉన్న కోటయ్య అనే వ్యక్తి చేయి అందించినప్పటికీ ప్రయోజం లేకపోయింది. అప్పటికే బుజ్జి హుస్సేన్ నీటిలో మునిగి పోయినట్లు తెలిపారు. అదే కంపెనీలో పని చేసే ఇమామ్ వలి అను అతను ఈ విషయాన్ని బుజ్జి హుస్సేన్ కుటుంబ సభ్యులకు తెలియచేయగా వారు వెంటనే అక్కడకు వెళ్లేసరికి చుట్టుపక్కల వారు చెరువులోకి దిగి నీటిలో మునిగిన బుజ్జి హుస్సేన్ను వెదికి బయటకు తీసుకు రాగా అప్పటికే బుజ్జి హుస్సేన్ మృతి చెందినట్లు గమనించారు. మృతుని భార్య షేక్. అఫ్జలున్ బి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ప్రత్తిపాడు ఎస్ ఐ నాగేంద్ర తెలిపారు. టుబాకో కంపెనీలో ఉన్న చెరువు చుట్టూ కనీసం భద్రతా ప్రమాణాలు కూడా లేకపోవడంతో ప్రమాదం చోటు చేసుకుందని ప్రజలు తెలుపుతున్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) సత్తెనపల్లి
హెచ్.ఎమ్.ఓ.పి 70/2024

బిట్వీన్
తెల్లాకుల ఉరఫ్ కంభాల శ్రీలక్ష్మీ .... పిటీషనర్
మరియు
తెల్లాకుల శివప్రసాద్ ....రెస్పాడెంట్
టు
తెల్లాకుల శివప్రసాద్ తండ్రి సుబ్బారావు వయసు 31 వాచ్ మెన్, యాగంటి అపార్ట్మెంట్, ప్లాట్ నెం 90, రత్నగిరి నగర్ ,పలకలూరి రోడ్డు, గుంటూరు పట్టణం మరియు జిల్లా.

పై నెంబర్ గల హెచ.ఎమ్.ఓ.పి 70/2024 అను నెంబర్ గల పిటీషన్ ను నాక్లయింటు మీపై విడాకుల కొరకు గౌరవనీయులైన శ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) సత్తెనపల్లి వారి కోర్టులో ఈ పీటీషన్ ను నాక్లయింటు దాఖలు చేసియున్నారు. ఈ పిటీషన్ లో మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు పంపినప్పటికీ మీరు సదరు నోటీసును తీసుకోనందున పైన తెలిపిన శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా పై విషయం గురించి మీకు తెలియజేయమని ఆర్డర్ వేసి యున్నందున మీకు ఈ విషయం గురించి ఈ ప్రకటన ద్వారా మీకు తెలియపరచటమైనది. మీయొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.27-06-2025తేదీకీ వాయిదా వేసి యున్నారు. వాయిదా రోజున ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోనవలయును. అట్లుగాని యెడల మీ పరోక్షంగా ఈ పిటీషన్ ను శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు అని తెలియజేయటమైనది..

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ 27/06/2025

ఇట్లు
కుర్రా శ్రీనివాసరావు,
జీ.వి శివ,
అడ్వకేట్స్, సత్తెనపల్లి.

ల్యాండ్ పత్రాలు పోయినవి

ఈశరాజు ఆంజనేయ రాజు, తండ్రి: కోటయ్య దాచేపల్లి అను నా యొక్క Land Document No. 1285/2018 పిడుగురాళ్ల సబ్ రిజిస్టార్ ఆఫీసువారిచే రిజిస్టర్ కాబడిన ల్యాండ్ పత్రాలు తీసుకొని ది. 30/05/2025 నా మోటార్ సైకిల్ పై పిడుగురాళ్ళలోని ఆక్సిస్ బ్యాంకు వద్దకు వెళ్ళి బ్యాంక్ పని చూసుకొని ఇంటికి వెళ్ళుచుండగా పైన తెల్పబడిన నా పత్రాలు మార్గమధ్యలో జారి పోయినవి. కావున మీకు ఎవరికైనా సదరు Land Document No.1285/2018 పత్రాలు దొరికిన యెడల ఈ క్రింది Ph. No. 9573067224 కు సమాచారం ఇవ్వగలరు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.28/2025

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru.
...Disputant
AND
PANCHUMARTHI SRAVAN KUMAR
& Others **...Opponents**

Notice to Opponents 3
Desineni Siva Shankara Rao
S/o. D. Tulasi Rao, W/as Govt Servent,
R/o. D.No. 1-43-10, Kanchanamala,
Nazer pet, Kamineni Vari Street, Guntur,
Guntur District **(Opponent No.3)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT
A.A.C.F.No.32/2025

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru.
...Disputant
AND
PANCHUMARTHI SRAVAN KUMAR
& Others **...Opponents**

Notice to Opponents 2 & 5
Thiyya Chenchaiah,
S/o. Chinnaiah, W/as Govt Servent,
R/o. D.No. 28-1-1974, Simhapuri Colony,
Mypadu Road Stone, House Pet,
Nellore - 524001 **(Opponent No.2)**
Desineni Siva Sankara Rao,
S/o. D. Tulasi Rao, W/as Govt Servent,
R/o. D.No. 4/179, Kotta Kanchanamala,
Nazer pet, Kamineni Vari Street, Guntur,
Guntur District -522001 **(Opponent No.5)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

పత్రికా ప్రకటన
జూనియర్ సివిల్ జడ్జి కోర్టు- వినుకొండ
ఇ.పి నెం. 102/2023, ఓ.యస్ నెం.57/2023

బిట్వీన్
చల్లా నరశింహరావు .... డి.హెచ్.ఆర్
ఎదిరి
గోగుల ప్రసాద్ ..... జె.డి.ఆర్
టు:
గోగుల ప్రసాద్, తండ్రి: దాసు అలియాన్ వెంకట దాసు డోర్ నెం.31-193/సి, మిర్చియార్డ్ ఎదురు, ఏనుగు పాలెం రోడ్డు, వినుకొండ పట్టణం, వల్నాడు జిల్లా.

పై నెంబరు అమలు పిటీషన్లో ఆర్డర్ 21 రూల్ 66 సి.పి.సి ప్రకారం మీకు నోటీసు జారీ చేయించుకొనుటకు కోర్టు ద్వారా ఎన్ని సార్లు బత్తాలు కట్టిననూ మీరు తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు తెలియజేయునది ఏమనగా ది.17-06-2025 న వాయిదా అయ్యియున్నది. సదరు వాయిదాకు మీరు స్వయంగాను లేక మీన్యాయవాది ద్వారాను పై కోర్టునకు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపగలరు, లేనియెడల శ్రీకోర్టు వారు మీ పరోక్షముగా తీర్మానం చేయగలరని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా:- 17-06-2025

ఇట్లు
చాగంటి వీరాంజనేయ చౌదరి
సయ్యద్ మహమ్మద్ ఖాశిం.
వాది తరపు న్యాయవాదులు,
వినుకొండ.
సెల్ నెం. 9848021892, 9030214799.

మహారాజశ్రీ సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో
ఓ.యస్ . నెంబర్ 643/2013

బిట్వీన్
నల్లబోతుల పద్మావతి భర్త అంకారావు
వడ్డవల్లి, సత్తెనపల్లి పట్టణం. ... పిటీషనర్/వాది
అండ్
1 మేకల అనూషా భర్త రమేష్ ఎలియాస్ రవి వడ్డవల్లి, సత్తెనపల్లి పట్టణం
2 అన్నపురెడ్డి రమణ భర్త శ్రీనివాసరావు భావనాఋషినగర్, వడ్డవల్లి సత్తెనపల్లి పట్టణం
..... రెస్పాండెట్స్ / ప్రతి వాదులు

పై నెంబర్ గల దావాలో మీరు ప్రతివాదులుగా వున్నారన్నీ మీలోని 1,2,వారులు అనేక పర్యాయములు పై కోర్టు వారు నోటీసులు పంపినప్పటికీ మీరు సదరు నోటీసులను తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీయొక్క హాజరు నిమిత్తం ది.23-06-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. వాయిదా రోజున ఉదయం 10-30 గం.లకు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరైమీయొక్కఆక్షేపణలుతెలుపకోవలెను.లేనియెడల శ్రీ కోర్టు వారు మీపై పరోక్షంగా తీర్మానించబడుననీ ఇందు మూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ :23-06-2025.

అంకాళ్ళ వెంకటేశ్వర్లు,
వాది తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి పల్నాడు జిల్లా.
సెల్ నెం 9059787848.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ.నెం.1/2024, ఐ.ఎ.నెం.2/2024 & ఐ.ఎ.నెం.3/2024 ఇన్ ఒ.యస్.నెం.223/2022

బిట్వీన్:
షేక్ జాన్ బీఏతురబీ(డైడ్) వగైరాలు
....పిటీషనర్లు/ వాదులు
మరియు
షేక్ ఖాజా మొహిద్దిన్ వగైరాలు
.....రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు,
ఆర్-2/డి-2: షేక్ రఫీ, తండ్రి.లేటు.షేక్ ఆఫ్జన్ @ జపాన్, నివాసం: స్తంభాలు గురువు 2వలైను, గుంటూరు-2

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.1/2024, ఐ.ఎ.నెం.2/2024 & ఐ.ఎ.నెం.3/2024 లలో 2వ రెస్పాండెంట్ అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.27-06-2025 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:27-06-2025

మారంరెడ్డి వెంకట సుబ్బా రెడ్డి,
పిటీషనర్లు/వాదులు తరపు అడ్వకేట్, గుంటూరు.

TENALI MUNICIPALITY

E-procurement Short Tender Tender notice

E-procurement Short Tender & Tender notice No.04/2025-26/General Funds Online tenders are hereby invited from the contractors/ contracting agencies for No. of tender Works :4 for Estimate amount of Rs. 97.45 Lakhs. The tender document is available for download from 10.06.2025 (11.00am) onwards and last date for bid submission for tender is on 13-06-2025 (3.30pm) & 24-06-2025(03.30pm), Further details can be seen at 'e' procurement market Place i.e., "www.apeprocurement.gov.in".

Sd/- COMMISSIONER
TENALI MUNICIPALITY

పొన్నూరు పురపాలక సంఘము

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

ఆర్.సి. నెం.528/2020/ఇ1 **తేది.10-06-2025**

పొన్నూరు పురపాలక సంఘ పరిధిలో 15వ ఆర్ధిక సంఘ నిధులతో మంచి నీటి సరఫరాకు సంబంధించిన పనికి అర్హత కలిగిన రిజిస్టర్ కాంట్రాక్టర్స్ నుండి ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

పనుల సంఖ్య: 1 అంచనా.విలువ : రూ.28.68 లక్షలు

1. బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడింగ్ ప్రారంభ తేదీ మరియు సమయము : 10-06-2025, మ॥4.00ల నుండి
2. బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడింగ్నకు చివరితేది మరియు సమయము : 18-06-2025, మ॥ 4.00ల వరకు,
3. టెండర్లు ఓపెనింగ్ తేదీ మరియు సమయము : 18-06-2025, సా॥ 4.30లకు

మిగతా వివరములకు WWW.tender.apeprocurement.gov.in వెబ్సైట్ను చూడగలరు.

సం/- కమీషనరు,
పొన్నూరు పురపాలక సంఘం.

సమస్యలపై మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల ధర్నా, వినతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఇంజినీరింగ్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేశారు. కమిషనర్ పర్వతనేని శ్రీధర్‌కు వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కూటమి ప్రభుత్వం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులతో చర్చలు జరిపి వారి డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, పండుగ సెలవులు, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాన్ని చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో కార్మికులు కె.రాజు కె.విజయ్, రమేష్, జి.శ్రీను, వెంకయ్య, వి.శ్రీనివాసరావు, మధు, రవికుమార్, కొండలు, జి.నాగేశ్వరరావు, కె.సాగర్‌బాబు పాల్గొన్నారు.

జెఇఇ మెయిన్స్ ర్యాంకర్‌కు ఎమ్మెల్యే సత్కారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జాతీయ స్థాయిలో జరిగిన జేఈఈ మెయిన్స్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం అభినందించారు. సత్తెనపల్లి పట్టణానికి చెందిన కరివెళ్ల హర్షిత్ జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా 352వ ర్యాంకు సాధించాడు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దివ్వెల శ్రీనివాసరావు, చౌట శ్రీనివాసరావు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పంపిణీ కోసం పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలాలను అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఎమ్మెల్యే అరవిందబాబు ఆదేశించారు. నరసరావుపేట పట్టణం 5 వార్డు, నరసరావుపేట మండలంలోని ఇక్కుర్రు, రొంపిచర్ల మండలం గోగులపాడు గ్రామాల్లో గత ప్రభుత్వం కేటాయించిన లేఅవుట్లను అధికారులతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. ఇక్కుర్రు పరిధిలో మున్సిపాలిటీకి కేటాయించిన లేఔట్‌లో 26 ఎకరాల్లో 1205 ప్లాట్లు, గోగులపాడు గ్రామంలో 7.63 ఎకరాలను 280 ప్లాట్లు ఏర్పాటు చేశారన్నారు. వీటిపై ఎమ్మెల్యే ఆర్డీవో కె.మధులత, నరసరావుపేట, రొంపిచర్ల తహశీల్దార్లు కె.వేణుగోపాలరావు, బి.నిర్మలతో చర్చించారు.

మాయమవుతున్న భారీ చెట్లు

ఎండల సందర్భంలో భారీచెట్లు ఒక్కటంటూ లేక నిర్మానుష్యంగా రహదారి

- కళ్లెదుటే నరికివేతకు గురవుతున్నా పట్టించుకోని అధికారులు
- నిలువ నీడ కరువవుతున్న పట్టణ వాసి

చెట్లను నరికి అనంతరం కలపగా తరలింపు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్రంలో కోటి మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం ప్రకటించగా మరోవైపు చిలకలూరిపేట పట్టణంతో దశాబ్దాల నాటి చెట్లు గొడ్డలి వేటుకు బలవుతున్నాయి. రహదారుల వెంబడి పచ్చదనంతో కళకళలాడుతూ ఎందరో చిరువ్యాపారులకు నీడనిస్తూ, పక్షులకు ఆవాసంగా నిలుస్తున్న మర్రి, రావి చెట్లు రంపపు కోలకు నేలకొరుగుతున్నాయి. వీటి సంరక్షణకు చట్టాలు సైతం ఉన్నా అవేమీ ఇక్కడ అమలు కావడం లేదు. షాపులకు అడ్డుగా ఉన్నాయంటూ కొందరు, పార్కింగ్ నిమిత్తం మరి కొందరు భారీ వృక్షాలను పట్టపగలే తొలగించేస్తున్నారు. పచ్చదనం కాపాడాల్సిన సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవటంతో ఎవరిష్టం వారిదైంది.

60 ఏళ్ల చెట్టు నరికివేత

పట్టణంలోని కెబి రోడ్డులో విశ్వనాథ్ థియేటర్‌ను పడగొట్టి ఇటీవలి కాలంలో ప్లాట్లుగా వేసి విక్రయించారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారు కొద్దిరోజుల క్రితం రోడ్డు మార్జిన్‌లోని భారీ రావి చెట్టును పట్టపగలే నరికించారు. నిత్యం రద్దీగా ఉండే రహదారిపై ట్రాఫిక్‌ను సైతం నిలిపేయించి రంపం మిషన్‌తో కోయడంతోపాటు వేర్లతో సహా పెకిలించారు. తహశీల్దార్ కార్యాలయానికి అతి సమీపంలోనే ఇది జరిగినా పట్టించుకున్న వారు లేరు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులతోనే ఈ పనులు చేయించినా మున్సిపల్ కమిషనర్, డి, శానిటరీ అధికారులకు సమాచారం లేదని చెబుతుండడం గమనార్హం.

పట్టణంలోని ప్రధాన రహదారులైన కె.బి. రోడ్డు, భాస్కర్ హాలు సెంటర్, పాత ప్రభుత్వాసుపత్రి రోడ్డు వెంబడి గతంలో పదుల సంఖ్యలో రావి, మర్రి, చింత తదితర భారీ చెట్లుండేవి. ఆ చెట్ల నీడలో ఎంతోమంది వీధి విక్రేతలు జీవనోపాధి పొందేవారు. వివిధ రకాల పక్షులు సైతం చెట్లను ఆవాసంగా చేసుకుని జీవించేవి. ప్రస్తుత అరకొర మినహా దాదాపు భారీ చెట్లన్నీ కలపగా మారి కనుమరుగయ్యాయి. దీంతో వేసవిలోగాని, ఉన్నట్లుండు వాన పడినప్పుడు కాని కొద్దిసేపు నిల్చోవడానికి కూడా నీడ కరువైంది. పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు కీలకమైన చెట్లను తొలగిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. కింది నుండి పైస్థాయి వరకు అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటుతూ ఫొటోలకు ఫోజులివ్వడంపై ఉన్న శ్రద్ధ ఇప్పటికే ఉన్న చెట్ల సంరక్షణపైనా పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

హోటళ్లు, రెస్టారెంట్లలో ఉచితంగా తాగు నీరివ్వాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యత, శుభ్రత, నిబంధనల అమలులో లోపాలపై ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పి.యజ్ఞనారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మంగళవారం పల్నాడు జిల్లా జెసి సూరజ్ ధనుంజయ్‌కు ఫిర్యాదు చేశారు. చిరుతిండి ప్యాకెట్లపై తయారీ తేదీ, గడువు ముగింపు తేదీలు పొందుపర చకుండా గడువు ముగిసిన తేదీలను తొలగించి విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో రంగులు, రసాయనాలు, టేస్టింగ్ సాల్ట్‌లను ఉపయోగించడం, నిల్వ ఉంచిన మాంసాన్ని ఆహారం తయారీకి వినియోగిస్తున్నారని తెలిపారు. అనుమతి లేని, నిబంధనలు పాటించని మినరల్ వాటర్ ప్లాంట్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. హోటళ్లు, రెస్టారెంట్లలో ఉచితంగా శుభ్రమైన తాగునీరు అందించాలనే నిబంధనను పాటించకుండా వినియోగదారులకు అమ్ముతున్నారని చెప్పారు. కమర్షియల్ గ్యాస్ బదులుగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాడడం వల్ల గ్యాస్ సరఫరాపై ప్రభావం పడుతోందన్నారు. ఈ అంశాలపై పరిశీలిస్తామని జెసి చెప్పారు.

అగ్రహారం భూముల రైతులకు పాస్ పుస్తకాలివ్వాలి

ప్రజాశక్తి - వినుకొండ

వినతిపత్రం ఇస్తున్న రైతులు, నాయకులు

అగ్రహార భూముల్లో రైతులకు వెంటనే పాస్ పుస్తకాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నూజెండ్ల మండలం అప్పాపురం అగ్రహారం భూమి రైతుల కమిటీ మంగళవారం తహశీల్దార్‌కు విన్నవించింది. 1930 నుండి 1970 వరకు అగ్రహారం రైతులకు పొలాలు, స్థలాలు అమ్మడం జరిగిందన్నారు. అప్పాపురంలో 900 ఎకరాలు, బొప్పుడివారిపాలెంలో 128 ఎకరాలు, మరలవారిపాలెంలో 180 ఎకరాలు, దేవుడి మాన్యం 100 ఎకరాలు, ఇలా మొత్తం 1620 అగ్రహారం భూములు ఉన్నాయని వివరించారు. 2022లో రీసర్వే చేయగా అగ్రహానికి ఎవరు అభ్యంతరం పెట్టలేదని, 2025 ఏప్రిల్‌లో ఫారం 5 నోటిఫికేషన్ ఎవరు అభ్యంతరం పెట్టలేదని, కావున వెంటనే ఫారం-6 విడుదల చేసి పాస్ పుస్తకాలు రైతులకు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో కె.హనుమంతరెడ్డి, పి.ఆశీర్వాదం, సురేష్‌బాబు, కోటేశ్వరరావు, వెంకట్రావు, యోహాను పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పల్నాడు జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా సీనియర్ స్త్రీ, పురుషుల ఫుట్‌బాల్ జట్టు ఎంపికను సత్తెనపల్లిలోని జిల్లా పరిషత్ సూగాలి హైస్కూల్ క్రీడా మైదానంలో మంగళవారం చేపట్టారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 50 మంది పురుషులు, 40 మంది మహిళలు హాజరవగా పోటీలను విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు ఐఎస్ నాగిరెడ్డి, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రారంభించారు. ఎంపికైన వారు త్వరలో జరిగే స్టేట్‌మీట్‌లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పిఇటిలు శ్రీరామ్‌రెడ్డి, అచ్చిరెడ్డి, మహబూబ్ సుభాని, నరసింహారావు, షేక్ మస్తాన్‌వలి, పీడీలు శ్రీనివాసరావు, రియాజ్ పాల్గొన్నారు.

మహిళా జట్టు : రాపూరి నవిత (మాదల), జంపని మహేశ్వరి (మాదల), సేవా శ్రావణి (మాదల), సేవ శ్రావ్య (మాదల) మాకాని మహేశ్వరి (మాదల), గుడిగుంటల దివ్య (ఇరుకుపాలెం), షేక్ సీమ షరీన్ (సత్తెనపల్లి), షేక్ షరిష్మా (సత్తెనపల్లి), గుడిగుంటల నవ్య (ఇరుకుపాలెం), కీసర రోహిణి (సత్తెనపల్లి), పి.అలేఖ్య (సత్తెనపల్లి), కె.త్రివేణి (సత్తెనపల్లి), తమటం త్రివేణి (సత్తెనపల్లి), పొట్టూరు విజయలక్ష్మి (సత్తెనపల్లి), సలిమడుగు మంజుల (సత్తెనపల్లి), సలిమడుగు మౌనిక (సత్తెనపల్లి), ఒట్ల అరుణ్ తేజశ్రీ (సత్తెనపల్లి), పెండెం ప్రవళిక ఇరుకుపాలెం, తాళ్లూరి స్వాతి కీర్తన (సత్తెనపల్లి), ఒట్ల సిరి (సత్తెనపల్లి) ఎస్.కె మీరాజాస్మిన్, (నరసరావుపేట) వి.ప్రిన్సి (నరసరావుపేట).

పురుషుల జట్టు : చింతలపూడి రాజు (మాదల), పి.రవికుమార్ (సత్తెనపల్లి), కాటేపల్లి శ్రీనివాసరావు (మాదల), కుందా ప్రవీణ్ కుమార్ (మాదల), చింతపల్లి రాజు (మాదల), ఎస్ వీరాంజనేయులు (సత్తెనపల్లి), కొత్తపల్లి శ్యామ్‌కుమార్ (మాదల), గొర్రెపాటి ప్రదీప్ కుమార్ (మాదల), తెల్లజర్ల సాయి (మాదల), పఠాన్ హుస్సేన్ (సత్తెనపల్లి), పగిడిపల్లి శివమణి (సత్తెనపల్లి), కొడవటి నరేష్ (మాదల), ఎస్‌కె ఇర్ఫాన్ (నరసరావుపేట), గుడిగుంటల గిరిప్రతాప్ (ఇరుకుపాలెం), నూర్‌బాషా మహమ్మద్ రఫీ (సత్తెనపల్లి), కృష్ణ ఆకాష్ (సత్తెనపల్లి), షేక్ మహబూబ్ సుభాని (సత్తెనపల్లి), దాసరి శివకృష్ణ (సత్తెనపల్లి), అందె ప్రణీత్ కుమార్ (సత్తెనపల్లి), షేక్ జావిద్ ఆలం (సత్తెనపల్లి), ఎస్‌కె జియావుద్దీన్ (సత్తెనపల్లి), బావి షేక్ మహబూబ్ జానీ (సత్తెనపల్లి), గుడిగుంటల ప్రసన్నకుమార్ (ఇరుకుపాలెం).

కౌలు రైతుల సమస్యలపై నేడు చలో కమిషనరేట్

సిసిఎల్ఎ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయాలి : కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం మంగళగిరిలోని వ్యవసాయశాఖ కమిషనరేట్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని, ఏ పి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు కోరారు. ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ఉన్న కేబి భవన్‌లో మంగళవారం కౌలు, రైతు సంఘాల నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాగంటి హరిబాబు మాట్లాడుతు నూటికి 70 శాతంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కౌలు రైతులు వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉండడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒకవైపున పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక, పెరిగిన ఎరువులు పురుగు మందుల ధరలకు అనుగుణంగా వ్యవసాయం గిట్టుబాటు కాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే, అన్నదాత సుఖీభవ పథకం క్రింద రూ.20 వేలు ప్రతి రైతు ఖాతాలో వేస్తామని చెప్పిందని

మీడియాతో మాట్లాడుతున్న ఎం హరిబాబు

అన్నారు. అధికారం చేపట్టి సంవత్సరం దాటుతున్న ఏ ఒక్క రైతు ఖాతాలో రూ.20 వేలు జమ కాలేదని ఆయన విమర్శించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కౌలు రైతులకు ఇప్పటికీ గుర్తింపు కార్డులు ఇవ్వలేదని అన్నారు. వెంటనే కౌలు రైతులను గుర్తించి, భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలను రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఇవ్వాలని ఏపీ కౌలు రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. భూమి స్వభావంతో సంబంధం లేకుండా అన్ని పంటలను ఈ-క్రాప్ చేయాలని అన్నారు. ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ కృష్ణా నది పరివాహక ప్రాంతంలో లంక భూములు సేద్యం చేస్తున్న రైతులకు వెంటనే పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం మంగళగిరిలోని సీసీఎల్ కార్యాలయం వద్ద కౌలు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ధర్నా జరుగుతుందని అన్నారు. ఏపీ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షాలకు పంటలు నష్టపోయి కౌలు రైతులు తీవ్ర నిరాశతో ఉన్నారని అన్నారు. పంట నష్టపోయిన కౌలు రైతులను ఆదుకునేందుకు అధికారులు నష్టపరిహారం అంచనా వేసి, పరిహారాన్ని వారి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి దుగ్గిరాల : మంగళగిరి కమిషనర్ కార్యాలయం వద్ద బుధవారం జరుగుతున్న ధర్నాకు మండలంలోని కౌలు రైతులందరూ తరలి రావాలని దుగ్గిరాల వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జెట్టి బాలరాజు కోరారు. రైతు సమస్యలపై ఈ ధర్నా నిర్వహించనున్నారని అందువలన కౌలు రైతులందరూ పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కుంచనపల్లి విద్యార్థిని సుజనకు షైనింగ్ స్టార్ అవార్డు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

పదవ తరగతి పరీక్షలలో 590 మార్కులు సాధించిన ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన దాశెట్టి సుజనకు షైనింగ్ స్టార్ అవార్డు లభించింది. సోమవారం గుంటూరులో జరిగిన కార్యక్రమంలో రూ. 20 వేలు ప్రోత్సాహక నగదు, మెడల్, ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ సమక్షంలో అందజేసినట్లు విద్యార్థిని తండ్రి దాసెట్టి కుటుంబరావు తెలిపారు. తన కుమార్తెకు అవార్డు రావడం పట్ల ప్రగతి బాల విద్యాలయం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్యానికి,అవార్డుకు ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న డాక్టర్ అన్నపూర్ణ

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నేరం

ప్రజాశక్తి - తెనాలి

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్ట ప్రకారం నేరమని జిల్లా ఉపవైద్యాధికారిణి డాక్టర్ ఈ అన్నపూర్ణ చెప్పారు స్థానిక పాత ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో మంగళవారం పిసిపిఎస్ డిటి సలహా సంఘం సమావేశం నిర్వహించారు. డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ గర్భస్థశిశు లింగ నిర్ధారణ పరీక్షలు స్కానింగ్ సెంటర్లలో నిర్వహించరాదని, అందుకు అనుగుణంగా స్కానింగ్ సెంటర్లు తనిఖీలు జరుపుతున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశాలు గర్భిణులకు అవగాహన కల్పించాలన్నారు. క్రొత్త స్కానింగ్ సెంటర్లు ఏవైనా అనుమతికి వచ్చాయా అని సభ్యులు ప్రశ్నించగా, రాలేదని ఆమె బదులిచ్చారు. సభ్యులైన సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీల్ కుమార్ ఈ చట్టం గురించి అవగాహన కల్పించే బోర్డులను ప్రధాన కూడళ్లు రైల్వే స్టేషన్, బస్టాండ్, పార్కుల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రపంచ బాలికాదినోత్సవం రోజు ప్రత్యేకంగా ఈ చట్టం గురించి ర్యాలీలు జరపాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ వినీల్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సురేష్, సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీల్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ ట్రెజరర్ నాళం శ్రీమన్నారాయణ, పెనుగొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పనిగంటలు పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కార్మికులు ప్రపంచవ్యాప్తంగా పోరాటాలు చేసి సాధించుకున్న 8గంటల పనిదినాన్ని రద్దుచేసి, ప్రభుత్వం కార్పొరేట్లకు మేలు చేసే విధంగా పనిగంటలు పెంచుతూ జూన్ 4న రాష్ట్ర మంత్రివర్గం చేసిన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కొల్లిపర బాబుప్రసాద్ డిమాండ్‌చేశారు. మంగళవారం తెనాలిలో సిఐటియు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికశాఖ సహాయ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక సంస్థ శాస్త్రీయంగా ఆలోచించి 8 గంటల పనిదినాన్ని అమలుచేసిందని, ప్రపంచం యావత్తు అమలవుతున్న కార్మిక సూత్రాన్ని మార్చడం అనాలోచితమన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చటానికి కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేయవలసిన సమయం ఆసన్నమయ్యిందని చెప్పారు. కార్మికులు పోరాటాలు చేయకపోతే బానిసలుగా బ్రతకాల్సిన పరిస్థితి దాపురిస్తుందని అన్నారు. మహిళలుపట్ల కూడా ప్రభుత్వం కనికరం చూపకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వ సవరణను వెనక్కి తీసుకోకపోతే కార్మికులు పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లే అన్నారు. అనంతరం కార్మికశాఖ సహాయ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

మాట్లాడుతున్న బాబుప్రసాద్

కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వలి, మున్సిపల్ పారిశుధ్య కార్మిక సంఘం ప్రెసిడెంట్ మంగళగిరి పద్మ, దుర్గాప్రసాద్, కె నరసింహారావు, కోటయ్య, సిహెచ్ లింగయ్య, సామ్రాజ్యం, డి వీరమ్మ, డి పద్మ, గంజి రమణ, బాపమ్మ, కోటేశ్వరి, కె పాములు, యం వజ్రం, ఎ కుమారి, ఎన్ ఆదాం, హైమావతి, పి శివమ్మ, డి సమాధానం, కె మీనాక్షి, జి నాగలక్ష్మి, పి సుహాసిని, పి రమణకుమారి, గంజి సుబ్బమ్మ, సిహెచ్ వెంకాయమ్మ, పి ఆదిలక్ష్మి, ఆర్ సువార్త తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం ఇస్తున్న నాయకులు , కార్మికులు

సిఆర్‌డిఎ కమిషనర్‌కు పారిశుధ్య కార్మికుల వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు

తమ సమస్యలను పరిష్కరించాలని అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టులో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు సిఆర్‌డిఎ కమిషనర్ కె కన్నబాబుకు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని,రూ 21వేలకు జీతం పెంచాలని, రాజధాని సామాజిక పెన్షన్ ను పునరుద్ధించాలని, కాంట్రాక్టు వ్యవస్థ రద్దుచేసి ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ లోకి తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు కె ఉమామహేశ్వరరావు, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు, నాయకులు కె గ్రేస్, శ్రీలత, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

జిడిసిసి బ్యాంకు స్కాం నిందితులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

కలెక్టరేట్ ఎదుట దీక్షల్లో పాల్గొన్న ఉద్యోగులు

జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని మంగళవారం జిల్లా కలెక్టరేట్ వద్ద సత్యమేయ జయతే పేరుతో ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించారు. కొందరు వ్యక్తులు ఉద్దేశ పూర్వకంగా జిడిసిసి బ్యాంకు సొమ్మును దోచేశారని, అయితే బ్యాంకు సొమ్మును దోచుకున్న అసలైన దోషులను వదిలేసి, బ్యాంకు ఉద్యోగులపై చర్యలు తీసుకోవటం సరికాదని ఉద్యోగ సంఘ నాయకులు అన్నారు. అసలైన దోషులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలి, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, డిబిఎఫ్ నాయకులు కొరివి వినయ్‌కుమార్, తదితరులు పాల్గొని ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సహకార రంగాన్ని కాపాడుకోవటానికి నిందితులపై విచారణ వేగవంతం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.అరుణ్‌కుమార్, ఎం.హనుమంతరావు, కోఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివకృష్ణ, వి.రమేష్‌బాబురెడ్డి పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో సాధారణ బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి : సిఐటియు

ప్రజాశక్తి - తెనాలి

వైద్యారోగ్య శాఖలో సాధారణ బదిలీలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగం శ్యామ్ ప్రభుత్వాన్ని కోరారు. సాధారణ బదిలీలకు సంబంధించి వైద్యారోగ్య శాఖ చీఫ్ సెక్రటరీ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు బదిలీలు చేపట్టాలన్నారు. ఒకే ప్రాంతంలో ఐదు సంవత్సరాలు, ఆపై సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి బదిలీ అనివార్యమని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు బదిలీలకు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత నివ్వాలని, కానీ అలా జరగటం లేదని ఆరోపించారు. బదిలీలు పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, జోనల్ ఆర్.డి, డి ఎం అండ్ హెచ్ ఓ లు సీనియార్టీ లిస్టులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. బదిలీల ప్రక్రియలో యూనియన్ ఆఫీస్ బేరర్స్, వికలాంగులు, స్పౌజ్, మెడికల్ గ్రౌండ్స్ లో కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయని, వాటిని ఆసరాగా చేసుకొని కొందరు ఉద్యోగులు బదిలీ కాకుండా ఉండేందుకు పావులు కదుపుతున్నారని ఆరోపించారు. వికలాంగుల విషయములో సంబంధిత ఉద్యోగి వికలాంగులు అయితేనే మినహాయింపు నివ్వాలని, అందుకు భిన్నంగా భర్త, లేదా భార్యను వికలాంగులుగా చూపించి బదిలీలకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి అడ్డదారులకు అధికారులు చెక్ పెట్టి పారదర్శకంగా బదిలీలు నిర్వహించాలని కోరారు.

మిట్టపల్లి విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగాలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

క్యాంపస్ ఇంటర్వ్యూలో తమ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల సెక్రటరీ ఎంబివి సత్యన్నారాయణ తెలిపారు. మంగళవారం మండలంలోని తుమ్మలపాలెం గ్రామంలోని శ్రీ మిట్టపల్లి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ గోపాలకృష్ణ, కళాశాల ట్రైనింగ్ అండ్‌ప్లేస్మెంట్ విభాగం ఆధ్వర్యంలో పిజీ, ఎంబిఎ రెండవ సంవత్సర విద్యార్థులకు ముత్తూట్ మినీ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రూ.3లక్షల వార్షిక వేతనంతో 8 మంది ఎంపికయ్యారని కంపెనీ హెచ్ ఆర్ అధికారి తెలిపారు. విద్యార్థులను కళాశాల

సెక్రటరీ ఏం.బి.వీ సత్యనారాయణ కళాశాల ఏ ఓ సి హెచ్ శ్రీనివాసరావు, కళాశాల టీ.పి.ఓకె విజయ్ కుమార్, ఎం బి ఏ విభాగాధిపతులు అభినందించారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - అచ్చంపేట

బాల్య వివాహాల గురించి వాటి వల్ల కిశోర బాలికలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యల గురించి గ్రామంలో అంగన్వాడీ టీచర్లు మంగళవారం అవగాహన కల్పించారు. కిషోర్ వికాసం వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమం భాగంగా వేల్పూరు గ్రామ పంచాయతీలో అంగన్‌వాడి కార్యకర్తలు సూపర్వైజర్లు ఆధ్వ ర్యంలో కిషోర్ బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సరైన మార్పులు గురించి అవగాహన కార్యక్రమం వేల్పూర్-1 సెంటర్ ఎస్సీకాలనీలో బాలికలకు, వారి తల్లిదండ్రులకు బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలు గురించి వివరించారు. బాల్య వివాహాలు చేయించమని ప్రతిజ్ఞ చేయించారు. పెదపాలెం సూపర్‌వైజర్ పి.బాల త్రిపురసుందరి, అంగన్వాడీ కార్య కర్తలు కే.అంజమ్మ, శివకుమారి, కిషోర్‌బాలికలు, వారి తల్లులు పాల్గొన్నారు.

శ్రీ సిల్మన్ స్కూల్‌లో యోగా శిక్షణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కారించుకొని మంగళవారం నరసరావుపేట పట్టణం నిమ్మతోట శ్రీ సిల్మన్ మెమోరియల్ ఎలిమెంటరీ స్కూల్‌లో యోగా శిక్షణ శిబిరం నిర్వహించినట్లు పల్నాడు జిల్లా టిడిపి నాయకులు నార్ల మారుతీబాబు తెలిపారు. ఈ సందర్భంగా యోగా గురూజీ కొత్త పెద్దన్న, వార్డులోని మహిళలకు, యువతకు, చిన్నారులకు యోగ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్ఎన్ఎస్ జానీ, బిసి సెల్ నాయకులు కోలా సంజీవ రావు, వేముల అంకారావు, దమ్మటి శ్రీనివాసరావు, ఎటిఎం మంజూర్‌వలి, నార్ల చైతన్య మహాదేవ్, సన్నెబోయిన వీరాంజనేయులు, గర్నేపూడి ఝాన్సీ రాణి, నార్ల కిరణ్ మహాదేవ్, గుంజి సామ్రాజ్యం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు కిట్టు అందజేస్తున్న అమలకుమారి

పీఎండీఎస్ విత్తనాల వినియోగానికి ప్రోత్సాహం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని ఉన్నవ గ్రామంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలకుమారి ఎన్‌పిఎమ్ (నాన్ పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్) దుకాణాన్ని సందర్శించారు. గ్రామానికి చెందిన కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ దుకాణం ద్వారా రైతులకు ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన ఘన జీవామృతం, కషాయాలు, పీఎండీఎస్ విత్తనాలు లభ్యమవుతున్నాయని ఆమె తెలిపారు. ఆమల కుమారి మాట్లాడుతూ ప్రస్తుతస్త్ర రైతులు తమ పొలాల్లో ప్రీ-మాన్సూన్ డ్రైవ్ సోయింగ్ విత్తనాలను వేసుకోవాలని సూచించారు. ఇది ఖరీఫ్ పంటలకు ముందు భూమిని సన్నద్ధం చేసేందుకు సహకరిస్తుందని చెప్పారు. ఈ విధానం సాగు వల్ల భూమి ఏడాది పొడవునా కప్పబడి ఉండటంతో, నేలలో సూక్ష్మజీవజాల అభివృద్ధికి అనుకూలంగా మారి ప్రధాన పంటలకు అవసరమైన పోషకాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. పశువులకు పోషక మేతగా కూడా ఉపయోగపడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. పీఎండీఎస్ విత్తనాల వినియోగం వల్ల వర్షపు నీటి నిల్వ సామర్థ్యం పెరుగడం, అదనపు పంటల ద్వారా రైతులకు ఆదాయం లభిస్తుందన్నారు. నేల సారాన్ని మెరుగుపరచి జీవ వైవిధ్యాన్ని కాపాడుతుందని తెలిపారు. రసాయన వాడకం, కలుపు, తెగుళ్ల సమస్యలు తగ్గి పంట వాతావరణ మార్పులకు తట్టుకునే స్థాయికి చేరతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రతి వ్యవసాయ యూనిట్ ఇన్‌ఛార్జ్ కోటేశ్వ రమ్మ, మాస్టర్ ట్రైనర్ బేబీరాణి, ఎన్‌సీఆర్‌పి పాములు పాల్గొన్నారు.

బడులు తెరిచేలోపు విద్యార్థి మిత్ర కిట్లు అందేనా?

పాఠశాలకు చేరిన విద్యార్థి మిత్ర కిట్లు

- ఇంకారాని యూనిఫాం, బూట్లు, సాక్సులు
- 20 శాతం మాత్రమే వచ్చిన బ్యాగులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల కోసం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పేరుతో సమగ్ర శిక్షా అభియన్ ఆధ్వర్యంలో పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థికి రూ. 2,279 ఖర్చు చేసి విద్యార్థి కిట్ పంపిణీ చేయనుంది. ఈ కిట్ నందు వచ్చే వస్తువుల తయారీ, నాణ్యతకు, పంపిణీకి సంబంధించి ప్రత్యేక కమిటిలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. గతంలో కాకుండా ప్రస్తుతం సెమిస్టర్ విధానంలో బోధించేందుకు వీలుగా పాఠ్య పుస్తకాలను ఏర్పాటు చేశారు. ప్రాధమిక విద్య నుండి 5వ తరగతి వరకు పిక్టోరియల్ డిక్షనరీలు, 6 నుంచి10వ తరగతి వరకు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలను అందిస్తున్నారు. యూనిఫాంలో కూడా మార్పులు చేసి అందిస్తున్నారు. అయితే ఈ నెల 12వ తేది నుండి పాఠశాలలు ప్రారంభం కాబోతుండగా పాఠశాలలకు ఇంత వరకు విద్యార్థి మిత్ర కిట్లు పూర్తి స్థాయిలో అందలేదు. దీంతో బడులు తెరిచే రోజుకి విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ పూర్తి స్థాయిలో జరగుతుందో లేదోనని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు పట్టణ మండల పరిధలోని పాఠశాలలకు నోట్ పుస్త కాలు, పాఠ్య పుస్తకాలు, డిక్షనరీలు, బెల్టులు మాత్రమే వచ్చా యనీ, ఇంకా యూనిఫాంలు, బూట్లు, సాక్సులు, స్కూల్ బ్యాగులు రావాల్సి ఉన్నాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

పిడగురాళ్ళ పట్టణ, మండల పరిధిలో ప్రాధమిక పాఠశాలలు 50, ప్రాధమిక ఉన్నత పాఠశాలలు 2, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 12 కలిసి మొత్తం 64 పాఠశాలలకు గాను 8892 మంది విద్యార్థులు ఉన్నారు.

మండల కేంద్రానికి చేరిన విద్యార్థి మిత్ర కిట్లు వివరాలు

	వచ్చినవి	రావాల్సినవి
మూడు జతల యూనిఫాంలు	0	8892
బెల్టులు	6,054	0
నోట్ పుస్తకాలు	53,898	0
పాఠ్యపుస్తకాలు	41,633	0
బ్యాగులు	2,293	6599
జత బూట్లు,		
రెండు జతల సాక్సులు	0	8,892
పిక్టోరియల్ డిక్షనరీ	650	0
ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ	987	0

కూటమి ప్రభుత్వంపై వైసిపి అసత్య ఆరోపణలు

టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజా రంజక పాలన జరుగుతోందనీ, వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ నీచమైన చర్యలకు పాల్పడు తున్నారని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డి కూడా సిగ్గూ లేకుండా మాట్లాడటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్య మన్నారు. మూడు రాజధానులు అంటూ ప్రజలను మభ్య పెట్టి చివరికి ఏ ఒక్క ప్రాంతానికి

సమావేశంలో మాట్లాడుతున్న కొమ్మాలపాటి శ్రీధర్

న్యాయం చేయలేక పోయారన్నారు. ప్రతి పథకంలో కోట్లాది నిధులను దారి మళ్లించి దోచుకున్నారని ఆరోపించారు. సమావేశంలో రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షులు దారునాయక్, రాష్ట్రతెలుగు రైతు అధికార ప్రతినిధి జి.జనార్ధన్‌బాబు, బుజ్జి పాల్గొన్నారు.

ఏపీ జెన్కో సెక్యూరిటీ సిబ్బంది బదిలీ

ప్రజాశక్తి- రెంటచింతల

సత్రశాలలోని కృష్ణా నదిపై నిర్మితమైన నాగార్జున సాగర్ టైల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులోని విజిలెన్స్ విభాగంలో పని చేస్తున్న ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ విజిలెన్స్ విభాగం చీఫ్ పి. పనసారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్ఈ వెంకట రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎం. సంతోష్ కుమార్‌ను విజయవాడలోనే విద్యుత్ సౌదాకు, కే.సతీష్‌కుమార్ యాదవ్, పి.వెంకట నాగేశ్వరరావును ఇబ్రహీం పట్నంలోనే డాక్టర్ నార్లతాతారావు థర్మల్‌పవర్ స్టేషన్‌కు బదిలీ చేశారని పేర్కొన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

మాచర్లలో రోగులకు రొట్టెలు పంచుతున్న అభిమానులు

బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సినీనటుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ జన్మదిన వేడుకలు సత్తెనపల్లిలో మంగళవారం నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణంలోని రఘురాం నగర్ ప్రజా వేదికలు టిడిపి శ్రేణులు బాలకష్ణ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కేక్‌కట్ చేసి బాలకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ కోమంటేని శోభారాణి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు మస్తాన్ వలీ, టిడిపి నాయకులు, దరువూరి నాగేశ్వరావు, చౌట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాచర్లలో

నందమూరి బాలకష్ణ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల చెన్నయ్య ఆధ్వర్యంలో సినీ నటుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 65వ జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలో నిర్వహించారు. ముందుగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గాజుల చెన్నయ్య మాట్లాడుతూ సినీరంగంలో చరిత్ర సృష్టించడమే కాకుండా, పేదలకు సేవలందిస్తూ, తనదైన శైలిలో రాజకీయాల్లోనూ ప్రతిభ కనబరుస్తూ హిందూపురం ఎమ్మెల్యేగా మూడుసార్లు విజయం సాధించాడన్నారు. క్యాన్సర్ రోగుల కోసం బసవ తారక వైద్యశాలను కొనసాగించటం అభినందనీయ మన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో పలువురు రోగులకు కాయలు, రొట్టెలు పంచిపెట్టారు. వైద్యాధికారి డాక్టర్ కె.పి చారి, షేక్ అబ్దుల్లా, షేక్ ఫరీద్, పలసా వెంకన్న బాబు, షేక్‌నాగూర్ వలి, గొడుగు శ్రీను, షేక్ ఖలీల్, ఉప్పుతోళ్ల అంజి, మేళ్ల వాగు గురులింగం, షేక్‌ఖాసిం, తాళ్లమణికంఠ, నాగరాజు, అక్కెం బాలకష్ణ పాల్గొన్నారు.

యోగా పోటీలో గెలుపొందిన విద్యార్థులు

కలెక్టర్ ఆధ్వర్యంలో యోగా పోటీలు

ప్రజాశక్తి - బెల్లంకొండ

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో యోగా ఆంధ్రకు బెల్లంకొండ మండలంలో ఎంపికైన వారికి జిల్లా యోగా పోటీలను కలెక్టర్ అరవింద్ బాబు ఆధ్వర్యంలో గుర్రం జాషువా హాల్లో నిర్వహించారు. బెల్లంకొండ ఆయుష్ ఆరోగ్య మందిరంలో యోగా శిక్షణ పొందిన మండల పోటీల్లో గెలుపొందిన వారు మంగళవారం జిల్లా పోటీల్లో పాల్గొన్నారు. సూర్యనమస్కారాలు. చిత్రలేఖనము. వ్యాసరచన, ఆసనాల పోటీలో పాల్గొన్న నలుగురు అభ్యర్థులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ధనుంజయ్ జయంతి, డాక్టర్ బి రవి, డాక్టర్ డిఇఓ రామకృష్ణ ఎన్నికైన అభ్యర్థులను అభినందించారు.

నేటి వర్క్ షాపును సద్వినియోగపర్చుకోవాలి

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పన, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సీడ్ -ఏపీ, స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం మాచర్లలో ఏర్పాటు చేయనున్న వర్క్ షాపును సద్వినియోగపర్చుకోవాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మ నందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. స్థానిక నెహ్రూనగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలు నుంచి ప్రారంభమయ్యే వర్క్ షాపులో వ్యవసాయం, ఉద్యానవన, పరిశ్రమలు, పశు సంవర్థక రంగాల్లో పరిశ్రమలను స్థాపించుటకు గల సాధ్యాసాధ్యాలు, పెట్టుబడులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడిలు, బ్యాంకు రుణాలు వంటి అనేక అంశాలపై నిపుణులు అవగాహన కల్పించడంతో పాటు తగిన సలహాలు, సూచనలు ఇస్తారని ఆయన పేర్కొన్నారు.

ప్రధాన కాలువల్లో పూడికతీత పనులు

ప్రజాశక్తి - వినుకొండ

ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు వినుకొండ మున్సిపల్ కమిషనర్ సూచనలతో రాబోయే వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పురపాలక సంఘ పరిధిలో రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా, దోమలను అరికట్టేందుకు పట్టణ పరిధిలోని అన్ని మేజర్ డ్రైనేజీలు డీసిల్టేషన్ చేయించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా బిపిఎస్ 2019, ఎల్ఆర్ఎస్ 2020 నియమాలకు లోబడి ప్రభుత్వం పట్టణానికి కేటాయించిన రూ.44.59 లక్షల నిధులతో పలు విడతలుగా కాలువ పూడికతీత ప్రారంభించారు. పట్టణంలోని వివిధ వార్డుల్లోని మార్కాపురం రోడ్డు, తిమ్మాయి పాలెం రోడ్డు, ఇసుకవాగు మెయిన్, పల్నాడు రోడ్డు, మెయిన్ డ్రైనేజీ ప్రాంతాల్లో డిస్టిల్టేషన్ పనులు మొదలు పెట్టారు. పనులను మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, మున్సిపల్ ఇంజనీర్ ఆదినారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ పర్యవేక్షించారు.

29న విజయవాడలో సెమినార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వర్తమాన రాజకీయ పరిస్థితులు, కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత సామాజిక న్యాయం కర్తవ్యాలు అనే అంశంపై విజయవాడ బాలోత్సవ భవన్‌లో జరగనున్న సెమినార్ విజయ వంతం చేయాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి రెడ్ బాషా పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం నరసరావుపేట పట్టణం పనసతోటలోని ఎంసిపిఐయు జిల్లా కార్యాలయంలో సెమినార్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు కేంద్ర కమిటీ సభ్యులు తూమాటి శివయ్య మాట్లాడుతూ కార్మికవర్గ అగ్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి సభలను నిర్వహించాలని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. సిద్ధాంతం కోసం మనిషి పుట్టలేదని అనుభవాల గుణపాటాలే సిద్ధాంతాలని ఓంకార్ అనే మాటలను గుర్తు చేశారు. ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి తూమాటి మణికంఠ, నాయకులు షేక్ అలీమ్, గోదా చిన్నమ్మాయి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పెదకాకాని గ్రంథాలయాధికారిగా నాగిరెడ్డి

ప్రజాశక్తి - పెదకాకాని

నాగిరెడ్డి

మండల కేంద్రమైన పెద కాకానిలోని గ్రంథాలయ అధి కారిగా నంద్యాల నాగిరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పని చేస్తున్న వేముల విజయ్ కుమార్ సాధారణ బదిలీలో భాగంగా గుంటూరు జిల్లా కేంద్ర గ్రంథాలయానికి బదిలీ అయ్యారు. నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథా ల యాన్ని వినియోగించుకోవాలని ముఖ్యంగా విద్యా ర్థులు పుస్తకా లను మిత్రుల జాబితాలో చేర్చు కోవాలని సూచించారు. నూతన గ్రంథాలయ అధికారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్వాడీ పిలుస్తోందిపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొత్తపేట ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ పరిధిలో మూడేళ్లు నిండిన పిల్లలను అంగ న్వాడీలో చేర్పించాలని కోరుతూ అవగాహన ర్యాలీ నిర్వ హించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడీ టీచర్స్ హేమలత, విజయలక్ష్మి, సచివాల యం మహిళా పోలీస్ స్వాతి పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న శిరోమణి

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి- తాడేపల్లి

బాల్య వివాహాలను నిర్మూలించాలని ఐసిడిఎస్ మంగళగిరి ప్రాజెక్టు సూపర్వైజర్ పి.శిరోమణి అన్నారు. పెనుమాక వందేమాతరం జిల్లా పరిషత్ హైస్కూల్లో కిషోర్ వికాసం పేరుతో బాలబాలికలకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివా హాలు జరుగుతున్నట్టు ప్రజలు గమనిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అధికారి చిన్ని కోటేశ్వరరావు, పెనుమాక మహిళా పోలీసులు అరుణిమ, కుమారి, అంగన్వాడి కార్యకర్తలు సరళ కుమారి, కిరణ్ మై, వెంకట్‌లక్ష్మి, మేరీ జసింత, లూర్థుమేరీ, అన్నామని, నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

దీక్షల్లో కూర్చున్న ఏసిసి సిమెంట్ కార్మికులు

189 రోజుకు చేరిన కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న దీక్షలు మంగళవారంనాటికి 189 రోజులకు చేరుకున్నాయి. దీక్షలను కొర్రపాటి ఆదినారాయణ ప్రారంభించారు. సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు, యూనియన్ నాయకుడు కూరపాటి స్టీవెన్ కోర్టులో కార్మిక వర్గానికి, యాజమాన్యానికి జరుగుతున్న వాదప్రతివాదనలు గురించి వివరించారు. ఎటువంటి అడ్డంకులు లేకుండా, ఎవరూ యాజ మాన్యానికి తొత్తులుగా మారకుంటే న్యాయం జరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. కార్మికులకు రావలసిన పరిహారం ఇప్పించే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. దీక్షలలో ఈ.సారమ్మ, వై.రమాదేవి, వై.సాంబ శివరావు, మరియమ్మ, కే.హగ్గయ్య కూర్చున్నారు. కార్యక్రమంలో బి. సూర్యప్రకాష్ రావు, ఎం. ఆశీర్వాదం, పిచ్చయ్య, నారదాసు. సుబ్బారావు, రమణ, గురవయ్య, శివకుమారి, ఆరిఫ్, డీ.మాణిక్యరావు పాల్గొన్నారు.

పనులను సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు పరిశీలన

రాజధాని పనులను పరిశీలిస్తున్న సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు, ఇతర అధికారులు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిని సిఆర్‌డిఎ కమిషనర్ కె కన్నబాబు మంగళవారం పరిశీలిం చారు. తొలుత ఆయన నిర్మాణ పనులు పూర్తైన రాయపూడి వద్ద సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాస గృహాలను పరిశీలిం చారు. కమిషనర్‌కు సిఆర్‌డిఎ ఇంజి నీరింగ్ విభాగ అధికారులు ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల క్వార్టర్స్‌లో జరుగుతున్న ఇంటీరియర్ పనులలో పురోగతిని వివరించారు.పనులు పూర్తైన భవనాలలో ఇంటీరియర్ వసతులను కమిషనర్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. భవనాల ఇంటీరియర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారు సంస్థల ప్రతినిధులను ఆదేశించారు.

అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీల బంగ్లాలు,హెచ్‌ఓడి టవర్ల నిర్మిత ప్రాంతాలను పరిశీలించారు. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు,ఈ - 6,ఈ - 12,ఎన్ -14 రహదారుల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి పనుల పురోగతి గురించి గుత్తేదారు సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.

నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వసతి సముదాయాలను, కార్మికులకు, కార్మికుల పిల్లలకు కల్పిస్తున్న మౌలిక వసతులను కమిషనర్ పరిశీలించి గుత్తేదారు సంస్థల ప్రతినిధులకు,సి ఆర్‌డిఎ అధికారులకు పలు సూచనలు చేశారు. కమిషనర్ వెంట సిఆర్‌డిఎ ఇంజినీర్ ఇన్ చీఫ్- ఆర్ గోపాలకృష్ణారెడ్డి,చీఫ్ ఇంజినీర్(ఇన్‌ఫ్రా)- సీహెచ్ ధనుంజయ, చీఫ్ ఇంజినీర్ (హౌసింగ్ అండ్ బిల్డింగ్స్) ఎన్.శ్రీనివాసులు, చీఫ్ ఇంజినీర్ హౌసింగ్ అండ్ బిల్డింగ్స్(నిర్వహణ విభాగం)డి శ్రీరామ చంద్రమూర్తి, చీఫ్ ఇంజినీర్(కార్యాలయాలు) పివికె భాస్కర్, ఎస్ఈ బిట్రా శ్రీనివాసరావు, అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

యోగాంధ్ర శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి - మంగళగిరి

యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ నాగలక్ష్మి

యోగాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. యోగాంధ్ర అవగాహన కార్య క్రమం లో భాగంగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎకో పార్క్ ఆవరణంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర-2025 అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామన్నారు. అనంతరం యోగా ట్రైనర్లు కార్యక్రమా నికి హాజరైన వారితో ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో తెనాలి సబ్‌కలెక్టర్ సంజన సిన్హా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మి, అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, కూటమి నాయకులు, నగరపాలక సంస్థ, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంగళగిరి సిడిపిఓకు సన్మానం

ప్రజాశక్తి - మంగళగిరి

సిడిపిఓను అభినందిస్తున్న యూనియన్ నాయకులు

మంగళగిరి ప్రాజెక్టు సిడిపిఓగా కే సరితని నియమిం చిన సందర్భంగా మంగళవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మంగళగిరి ప్రాజెక్టు కమిటీ గౌరవా ధ్యక్షులు వేముల దుర్గారావు, కమిటీ సభ్యులు ఆమెకు బొకే అందించి అభినందించారు. దుర్గారావు మాట్లాడుతూ మంగళగిరి ప్రాజెక్టులోనే కే సరిత ఏసిడిపిఓగా గత కాలం అనేక నెలలుగా పనిచేస్తున్నారు, తిరిగి వారికి ఈ ప్రాజెక్టు లోనే పదోన్నతి లభించడం అభినందనీయమని అన్నారు. వారి పరిధిలో అంగన్వాడీల సమస్యలు ఏమి ఉన్నా పరి ష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు కే హేమలత, సరళ, రుక్మిణి, ఆర్ వి ఎన్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

కర్మకాండల షెడ్డు నిర్మాణం

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సీతానగరం పుష్కర ఘాట్ల వద్ద స్థానిక ఎమ్మెల్యే నారాలోకేష్ రూ. 8లక్షల సొంత నిధులతో కర్మకాండల నిర్వాణ కోసం చేపట్టిన రేకుల షెడ్డు నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మంగళవారం తెలిపారు. కృష్ణానదిలో కర్మకాండలు నిర్వహించే వారికి ఇప్పటిదాకా ఎటువంటి షెడ్డు లేకపోవడంతో నదిలోనే పనులు ముగిం చుకుంటున్నారని చెప్పారు. విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి తమ సొంత నిధులు విడుదల చేశారని చెప్పారు.

నిర్మాణంలో ఉన్న కర్మకాండల షెడ్డు

చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

బీమా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ పరిధిలో కొలకలూరు, ఖాజీపేట గ్రామాల్లో ప్రమాదవశాత్తు చనిపోయిన జనసేన కార్యకర్తల కుటుంబాలకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బీమా చెక్కులు అందజేశారు. మంగళవారం ఆయా గ్రామాల్లో పర్య టించిన మంత్రి ఇటీవల మృతి చెందిన గమిడి ఏడుకొండలు, వెలివల మహేష్‌బాబు కుటుంబ సభ్యులని పరామర్శించారు. జనసేన పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. పార్టీ తరపున రూ.5 లక్షల చొప్పున ప్రమాద బీమా చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్‌రావు, బాధిత కుటుంబ సభ్యులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పురస్కారాన్ని అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే నజీర్ అహ్మద్

షైనింగ్ స్టార్ పురస్కారం అందుకున్న జోయల్ త్యాగి

ప్రజాశక్తి - తెనాలి

'పది'లో సత్తా చాటిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అంది స్తున్న షైనింగ్ స్టార్స్ ప్రతిభ పురస్కారాన్ని రూరల్ గ్రామం కొలకలూరుకు చెందిన సుద్దపల్లి జోయల్ త్యాగి అందుకున్నారు. తెనాలి కెకె ఆర్ గౌతం స్కూల్‌లో పదవ తరగతి చదివిన జోయల్ త్యాగి 600 మార్కులకు 595 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనబరిచాడు. షైనింగ్ స్టార్స్ ఇన్ పదవ తరగతి 2025 పేరిట ప్రభుత్వం ప్రతిభ అవార్డు బహూకరణను గుంటూరులోని బి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. కలెక్టర్ యస్. నాగలక్ష్మి, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు పురస్కారాలను అందించారు. అవార్డు క్రింద రూ.20వేలు నగదు, ప్రశంసా పత్రం, మెడల్‌ను విద్యార్థులకు బహుకరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధి కారి రేణుక, గుంటూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ షేక్. సజీల, జోయల్ తండ్రి ప్రముఖ న్యాయవాది సుద్దపల్లి మురళీధర్ పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో బదిలీలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ సెక్రెటరీ ఎన్ శ్రీనివాసరావు, మరో ముగ్గురు సిబ్బంది బదిలీ అయ్యారు. సెక్రటరీ పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు యార్డుకు బదిలీ కాగా, సూపర్‌వైజర్లు రాంబాబు, రేపల్లె తిరుమలరావు తెనాలి యార్డుకు బదిలీఅయ్యారు. బాపట్ల యార్డు నుండి డిప్యూటేషన్ మీద దుగ్గిరాల యార్డు లో పని చేస్తున్న జ్యోతి తిరిగి బాపట్ల యార్డుకు బదిలీ అయ్యారు. తెనాలి యార్డు సెక్రెటరీ జేవీ సుబ్బారావు దుగ్గిరాల యార్డుకు సెక్రెటరీగా బదిలీ మీద రానున్నారు.

సంగీత రాణికి ఎఎన్‌యు పిహెచ్‌డి

ప్రజాశక్తి - పెదకాకాని

ఆచార్య నాగార్జున యూనివర్శిటీ నుండి మొండితోక సంగీత రాణి పిహెచ్‌డి పట్టా సాధించారు. సామ్యూల్ జార్జి ఇనిస్టిట్యూట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సంగీత రాణి 'మ్యాటిక్స్ ఇన్వెస్టిగేషన్ అండ్ ట్రిపుల్ ఆర్ హైబ్రీడ్ నానో పార్టికల్ సప్‌షన్స్ విత్ ద ఎనాలసిస్ ఆఫ్ హాట్ ట్రాన్స్‌ఫర్ రేట్' అంశంలో పరిశోధన చేశారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ నుండి పిహెచ్‌డి సాధించిన సంగీత రాణికి పలువులు అభినందనలు తెలిపారు.

తెనాలి మున్సిపల్ కమిషనర్ బదిలీ

ప్రజాశక్తి తెనాలి

మునిసిపల్ కమిషనర్ బి.శేషన్న బదిలీ అయ్యారు. సాధారణ బదిలీలలో భాగంగా ఆయన నంద్యాల మున్సిపల్ కమిషనర్‌గా వెళ్లారు. ఆయన స్థానంలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న సి ఓబులేసును తెనాలి కమిషనర్‌గా బదిలీ చేశారు.

తాగునీటి సరఫరాలో సమస్యలు లేకుండా చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

నగర ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) అన్నారు. మంగళవారం ది గుంటూరు సిటీ మునిసిపల్ రేట్‌పేయర్స్ అసోసియేషన్ సభ్యులు మేయర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి, అభినందించి నగరంలో త్రాగునీటి సరఫరా మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, గతంలో గుంటూరు నగరంలో త్రాగు నీరు సరఫరాలో సమస్యలు తలెత్తుట వలన ప్రజలు ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయని, మరల అటువంటి సమస్యలు తలెత్తకుండా త్రాగు నీటి సరఫరాలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు నిర్దేశిత సమయానికి ఈ.యల్.యస్.ఆర్ లను శుభ్రం చేయించాలని, అలాగే పైపు లైన్లు మరమ్మతులకు లోనైతే వెంటనే వాటికి మరమ్మతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తాగునీటి సరఫరాలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. సదరు కార్యక్రమంలో ది గుంటూరు సిటీ మునిసిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ సభ్యులు ఓరుగంటి నారాయణ రెడ్డి, వల్లూరి సదాశివరావు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన రేట్ పేయర్స్ అసోసియేషన్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ కోవెల మూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు

నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలి

ఇంజినీరింగ్ అధికారులతో మేయర్, కమిషనర్ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో చేపట్టే అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, ప్రమాణాలు పాటించకపోతే బిల్లుల చెల్లింపు చేయబోమని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర స్పష్టం చేశారు. మంగళవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, కాంట్రాక్టర్ల సమస్యలపై సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివద్ధికి కాంట్రాక్టర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని, కాంట్రాక్టర్ల పట్ల పక్షపాతం లేకుండా పారదర్శకతతో నిర్దేశిత గడువు మేరకే బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. అధికారులు, సిబ్బంది వద్ద ఉండాల్సిన ఫైళ్లుకాంట్రాక్టర్ల దగ్గర ఉంటే సంబందిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. కాంట్రాక్టర్లు అసంపూర్తిగా పనులు చేపట్టడానికి వీలు లేదన్నారు. వీధి దీపాల సమస్యలపై ఎలాంటి ఫిర్యాదులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లకు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిధి పోర్టల్ ద్వారేనే చెల్లింపులు చేస్తామన్నారు. కాంట్రాక్టర్లు తమ పరిధికి మించి పనులను పొంది వాటిని సకాలంలో చేయట్లేదన్నారు. 2023-24లో టెండర్ పొంది, ప్రారంభించని పనులను, 2024-25లో అగ్రిమెంట్ పొంది, పనులు ప్రారంభించకుండా, నోటీసులకు కూడాస్పందించని వర్క్‌లను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో కాంట్రాక్టర్ల సంఘం నాయకులు కొండా రమేష్ మాట్లాడుతూ జిఎస్టీ క్లియరెన్స్ సర్టిఫికేట్ లేకుండా బిల్లులు చెల్లించాలన్నారు. ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ విధానంలో బిల్లులు చెల్లించాలని, నిధి పోర్టల్ ల్లో కూడా గడువు మేరకే అప్ లోడ్ చేయాలని కోరారు. సమావేశంలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, డిఈఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లుపాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జిఒ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గత సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంబంధించిన జిఓలు ఇవ్వాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఇంజినీరింగ్ విభాగం జిల్లా కన్వీనర్ పూనేపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం గుంటూరు నగరపాలక సంస్థ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీతాలు పెంచకుండా అన్యాయం చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా ఏడాది అయినా ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. వెంటనే మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు సమ్మెకు కూడా వెనకాడబోమని చెప్పారు. సిఐటియు నగర తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లా డుతూ 2023 డిసెంబర్ 26 నుండి 2024 జనవరి 10 వరకు 16 రోజుల పాటు జరిగిన మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఒప్పందాలకు జీవోలు ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని అన్నారు. రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్ళకు పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.75 వేలు, ప్రమాద మరణానికి ఎక్స్‌గ్రేషియో రూ.7 లక్ష రూపాయలకు పెంపు, దహన సంస్కార ఖర్చులకు రూ.20 వేలకు పెంపు, రిటైర్మెంట్ అయిన, మరణించిన, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం నాయకులు పాశం పూర్ణచంద్రరావు, శ్రీనివాసరావు, రసూల్, రబ్బాని, తదితరులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు

చట్టాలపై అవగాహనతోనే న్యాయవ్యవస్థ మనుగడ

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

న్యాయవాద వృత్తిలో పూర్తి అధ్యయనంతో న్యాయ శాస్త్రంపై పట్టు సాధించడం ద్వారానే న్యాయవాదులు ఉన్నతంగా రాణిస్తారని జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది పామిడిమర్రి లక్ష్మి నిఖిత రాసిన 'మాస్టరింగ్ ది ఆంధ్రప్రదేశ్ జూనియర్ సివిల్ జడ్జి ఎగ్జామినేషన్స్' పుస్తకాన్ని స్థానిక అరండల్‌పేట గీతా రీజెన్సీ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లేబర్ కోర్టు న్యాయమూర్తి డి.రాములు మాట్లాడుతూ న్యాయవాదులుగా రాణించాలంటే కఠోర శ్రమ ఒక్కటే మార్గమని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.శాంత కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా పాలనా యంత్రాంగాన్ని, రాజకీయ వ్యవస్థను గాడిన పెట్టేందుకు న్యాయవ్యవస్థ పెద్దన్నలాగా వ్యవహరిస్తుందని చెప్పారు. జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపకరిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో మొదటి జిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి సత్యవతి, జిల్లా మూడవ అదనపు శ్రీనివాస్, జిల్లా ఐదవ అదనపు సెషన్స్ జడ్జి నీలిమ, విశ్రాంత న్యాయ మూర్తి ఎం జేసు రత్నకుమార్, జి అరుణ్ సౌరి, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.సురేష్‌బాబు న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి సాయి కళ్యాణ చక్రవర్తి తదితరులు

గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణకు విశేష స్పందన

ముగింపుసభలో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గుజ్జనగుండ్లలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గత 45 రోజులుగా నిర్వహించిన కంప్యూటర్ శిక్షణ ముగిసింది. ఈసందర్భంగా మంగళవారం విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహించిన ముగింపు సభలో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానోత్సవం నిర్వహించారు. ముగింపు సభకు అధ్యక్షత వహించిన సిఐటియు నాయకులు కె.నళినీ కాంత్, ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజ్ పూర్వ ప్రొఫెసర్ ఎం.వెంకటేశ్వరరావు, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఎన్.భావన్నారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్ నైపుణ్యాలు పెరగడానికి ఇటువంటి శిక్షణలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల భవిష్యత్తు కెరీర్, ఇతర డిజిటల్ అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అలాగే నామ మాత్రంగా ఫీజుతో ఎంఎస్ ఆఫీసు, ఎంఎస్ ఎక్సెల్, పవర్ పాయింట్, ఫోటో షాప్ వంటి కోర్సులలో శిక్షణ ఇవ్వటం అభినందనీయం అన్నారు. అనంతరం ప్రొపెసర్ ఎం.వెంకటేశ్వరరావు శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో శిక్షణ ఇచ్చిన కె.రమ్య, స్థానిక సిఐటియు నాయకులు షేక్.ఖాశింవలి, బి.సత్య నారాయణ, షేక్.బాషా, షేక్ ఖాశిం షహీద్, సచివాలయం ఉద్యోగుల సంఘం నాయకులు కె.అనురాధ పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టికెట్లు అందచేస్తున్న ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, తదితరులు

ఎన్‌సిసి పరీక్షలలో హిందూ ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులోని 25(ఎ) బిఎన్ వారు ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన 'సి' సర్టిఫికేట్ పరీక్షకు స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థులు 12మంది హాజరు కాగా అందరూ ఎ గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియచేశారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 'సి' సర్టిఫికేట్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎన్‌సిసి అధికారుల చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందచేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు పాల్గొని విద్యార్థులను, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఓ.ఎస్.డి. డాక్టర్ పి.సీతారామయ్య, ఎన్‌సిసి ఎఎన్ఒ లెఫ్టినెంట్ సి.హెచ్.అజిత్‌బాబు పాల్గొన్నారు.

ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో జూపూడి రంగరాజు, ఎన్‌సిసి అధికారులు